నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | డిసెంబర్ 07. 2024 | www.navatelangana.com

నేడు తొలి మహాసభ

నవతెలంగాణ - మహబూబ్ నగర్

సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర తొలి మహాసభ శనివారం సీనియర్ సిటిజన్లఫోరం కార్యాలయం మెట్టు గడ్డ పారిశ్రామిక వాడలో జరుగుతున్నట్లు నిర్వాహకులుకే లక్ష్మణ్ గౌడ్, బోలో యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలలో ఉర్దూ ముసాయిదాపై కవి సమ్మేళనం సమరస్య ప్రజాజీవనం లౌకిక తత్వం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మత ప్రసక్తి లేని స్నేహపూర్వకమైన మానవ సంబంధాలు వర్ధిల్లాలి అన్న తెలుగు భాషా సాహిత్యకారుల ఆకాంక్ష నుండి సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరంలి 2023 ఆగస్టులో ఏర్పడినట్లు వారు తెలిపారు.ఈ 16 నెలలుగా మత విద్వేష రాజకీయాలకు ప్రత్యామ్నయంగా లౌకిక భావాజాల వ్యాప్తి కోసం ఈ సంస్థ పని చేసిం దని తెలిపారు. సమూహ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కే లక్ష్మణ్ గౌడ్ ,ఖలీల్,బోలయాదయ్య 9704930509,9912915982 ,9912206427 సంప్రదించాలని తెలిపారు.

రెండు లక్షల రుణమాఫీ పై అవగాహన

నవతెలంగాణ - భూత్పూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఏడాది పాలనపై ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా 6 గ్యారంటీలు అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 50వేల ఉద్యోగాల నియామకం,యువతకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణంపై, కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలపై భూత్పూర్ పోలీస్ బృందం అవగాహన కల్పించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్, పోతులమడుగు, మద్దిగట్ల, గ్రామాలలో ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కార్యక్రమంలో టీం లీడర్ విజయ్ కాంత్, జయప్రకాశ్, లక్ష్మణ్, ఉదయ్ కుమార్, ప్రాన్సిస్, సంతోషమ్మ, మల్లమ్మ,పద్మ, అన్నాసాగర్ పంచాయతి సెక్రటరీ, పోతుల మడుగులో ఆర్ఐ, మాజీ సర్పంచ్ హర్యానాయక్, మాజీ ఎంపీటీసీ, భూత్పూర్ పోలీస్ బృందం వారు , గ్రామ ప్రజలు అధికంగా పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయాలి

- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్
- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్ కు ఘన సన్మానం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



యువజన కాంగ్రెస్ విభాగాన్ని జిల్లాలో మరింత పటిష్టంగా చేయాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు.జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మహ్మద్ ఆవేజ్ అహ్మద్ ను శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కొత్వాల్, నాయకులు ఘనంగా సన్మానం చేశారు. కొత్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో యువజన విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇప్పటి చాలా మంది జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు ఒకప్పుడూ యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజేబెనహర్, నాయకులు సాయిబాబా,అజ్మత్అలీ,ఫక్రుద్దీన్,పీర్‌సాదిక్, గులామ్ జహీర్,అక్బర్, అలీం,నవనీత,వెంకటలక్ష్మి,అంతయ్య,సంజీవ్, జగదీశ్ పాల్గొన్నారు.

పట్టణంలో అమృత్ 2.0 స్కీం సర్వే

నవతెలంగాణ జడ్చర్ల



జడ్చర్ల మున్సిపాలిటీ రూపురేఖలు త్వరలో మారనున్నాయి. అమృత్ 2.0 స్కీం సర్వే ఆఫ్ ఇండియా వారిచే మాస్టర్ ప్లాన్ రూపకల్పనకై డ్రోన్ ఫ్లై సర్వే ప్రారంభించారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది,సర్వే ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ పరిశీలన

నవతెలంగాణ నవాబ్‌పేట

మండల పరిధిలోని కూచూర్ గ్రామ వన నర్సరీలో మొక్కలు నాటేందుకు నూతన బ్యాగ్ ఫిల్లింగ్‌ను,అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో జయరాం నాయక్ ఐసీడీఎస్ సీడీపీఓ పారిజాత అదనపు ఐసీడీఎస్ సీడీపీఓ చందనేశ్వరి ఏపీఓ జ్యోతి సూపర్వైజర్ రత్నమాల పంచాయతీ పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని సూచించారు.ఆరోగ్యంగా ఉండాలంటే సరైన సమయంలో సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నవాబ్‌పేట

నవాబుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ హాశం తల్లి స్వర్గస్తురాలైన విషయం తెలుసుకున్న వెంటనే వారి అంత్యక్రియలకు జేకే ట్రస్టు ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ జేకే డైరెక్టర్, వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్ చారి, నవాబుపేట మండల కాంగ్రెస్ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు, నవాబుపేట మండలం మాజీ మైనార్టీ అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ అజార్ ,మైనార్టీ నాయకులు మహమ్మద్ మునహర్,మహమ్మద్‌సాదిక్,మహమ్మద్ కాజల్లి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



మహమ్మదాబాద్: క్రీడాలు మానసిక ఉల్లాసాని పెంపొందించడమే కాక మనిషికి మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని న్యూ బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ చెన్నారెడ్డి, ప్రిన్సిపాల్ దేవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో న్యూ బ్రిలియంట్ స్కూలో క్రీడాఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థులకు మానసిక శారీరిక, ఉల్లాసాని క్రీడలు కలిగిస్తాయని సూచించారు. విద్యార్థి దశ నుంచే నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.పాఠశాల డైరెక్టర్లు హన్మంతురెడ్డి,కృష్టారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శివజగదీష్ కు డాక్టరేట్

నవతెలంగాణ- రాజాపూర్



మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల కేంద్రంలో నివాసం ఉంటున్న నెరేళ్ళపల్లి వాసి శివ జగదీష్ చిన్నతనం నుండే డాక్టరేట్ పట్టా పొందాలనే పట్టుదలతో గణితంలో డాక్టరేట్ పొద్దారు.నెరేళ్ళపల్లి గ్రామంలో రామచంద్రయ్య, విజయ లక్ష్మి దంపతుల మొదటి కుమారుడు శివ జగదీష్.స్వగ్రామంలో తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ తన ముగ్గురు కుమారులను మంచి ఉన్నత స్థానంలో చూడలనుకున్న ఆ తల్లిదండ్రుల కలను ముగ్గురు కుమారులు నెరవేర్చారు.కుటుంబంలో మొదటి కుమారుడు అయిన శివ జగదీష్. తన ఇంటర్ నుండే జడ్చర్ల కేంద్రంలో అద్దె రూమ్ లలో ఉంటూ విద్యను కొనసాగించారు.ఒక వైపు ఉదయం కళాశాలకు వెళ్లడం సాయంత్రం వేళ పిల్లలకు ట్యూషన్ చెప్పడం మొదలుపెట్టారు.ఎంతో ఆర్థికంగా ఇబ్బందులు పడిన చదువు విసయంలో వెనుక అడుగు వెయ్యలేదు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో డిగ్రీ,బి.ఎడ్,పీజీ మాథ్స్ పూర్తి చేసుకొని జడ్చర్ల కేంద్రంలోని ఓ పేరున్న ప్రవేట్ కళాశాలలో గణిత లెక్చరర్ గా పని చేస్తూ అటు విద్యార్థులకు చక్కటి గణితని బోదిస్తూ ఇటు తను అనుకున్న పిహెచ్‌డి కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు.ఆరు సంవత్సరాల కృషితో ఉస్మానియా విశ్వవిద్యాలయం గణిత ప్రొఫెసర్ మర్పడగా చెన్న క్రిష్టరెడ్డి పర్యవేక్షణలో న్యూమరికల్ అనాలసిస్ ఆఫ్ బౌండరీ లేయర్ ఫ్లో హీట్ అండ్ మాస్ ట్రాన్సుర్ క్యారెక్టర్ స్టిక్స్ ఆన్ నాన్ న్యుటోరియన్ నాను ఫ్లూయిడ్ ఓవర్ ఏ స్ట్రెస్టింగ్ షీట్ అనే అంశంపై శివ జగదీష్ సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్ లభించింది.ఈ సందర్భంగా అటు జగదీష్ పుట్టిన గ్రామం ఇటు జడ్చర్ల కేంద్రం నుండి మరియు విద్యార్థులు ,మిత్రులు భారీఎత్తున అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో కీ॥శే.బీమగల్ల జంగయ్య గారి కూతురు లక్ష్మీ వాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంది ంచారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రచమల్ల యాదగిరి, లింగం, నాజీమ్ బేగ్, పల్లె శేఖర్, బీమగల్ల నర్సింహులు, వెంకటేష్, రాములు గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పలువురు హాజరు

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పాలమకుల బాల చెన్నయ్య కుమారుడు గణేష్ వివాహ వేడుకలో బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నవాబ్ పేట : రెడ్ రోజ్ ప్యాలెస్ షాద్‌నగర్ లో జరిగిన కోళ్ళగుట్ట తండా గ్రామ వాసి వడిత్యావత్ కోట్య నాయక్-లక్ష్మి ల ద్వితీయ కుమారుడు వడిత్యావత్ కిషన్ నాయక్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. సేవాలాల్ సేన మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుఎల్.ప్రేమ్ కుమార్ నాయక్, రాష్ట్రనాయకులు హరి నాయక్,సేన నియోజకవర్గ ఇన్చార్జి చందు నాయక్,సేన మండల ఉపాధ్యక్షులు దేశ్య నాయక్,యువసేనా మండల అధ్యక్షులు వినోద్ నాయక్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతృప్తినివ్వలేదు...

ఏడాది పాలనపై భిన్నాభిప్రాయాలు

- ఇచ్చిన హామీలు గాలికి...
- ఆగిన ప్రాజెక్టుల నిర్మాణాలు.. విడుదల కాని నిధులు
- ప్రతిపక్షాల విమర్శలు...
- మాది ప్రజాస్వామ్య బద్ధమైన పాలన : కాంగ్రెస్ నేతలు
- చెప్పిందే చేస్తున్నామని వెల్లడి



(ఫైల్ ఫోటో)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తరువాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకిరాగా.. పదేళ్లు అధికారంలోనే కొనసాగింది. 2023 డిసెంబర్ నెలలో వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణలో తొలిసారి కాంగ్రెస్ అధికార పీఠాన్ని అదిరోహించిన విషయం తెలిసిందే. 2023 డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తి చేసుకుంది. ఏడాది పాలనపై ప్రభుత్వం సంబరాలు నిర్వహిస్తోంది. మూడురోజుల పాటు హైదరాబాద్‌లో కార్యక్రమాలు నిర్వహిస్తోండగా, జిల్లాలోనూ అభివృద్ధి పనులపై అధికారులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలాఉంటే.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు కాలేదని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎదుగు బొదుగు లేని పాలమూరు రంగారెడ్డి పనులు



ఈ జిల్లా రైతు బిడ్డను నేను పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు కేటాయించిన నిధులే ఖర్చు చేయలేదు. ఇచ్చిన హామీలను ఏడాది కాలం అయినా నెరవేరలేదు. రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని చెప్పారు. అదీ పూర్తిగా జరగలేదు. మహిళలకు నెలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. రైతు కూలీలకు ఒక్కో కుటుంబానికి రూ.12000 కౌల రైతులకు రూ.12,500 ఏడాది చొప్పున ఇస్తామన్నారు. నిరుద్యోగుల భృతి పింఛన్ల పెంపుదల తదితర పథకాల ఊసే లేదు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించి బస్సులను పెంచకుండా అసౌకర్యం కల్పించారు. రైతు బిడ్డను అధికారంలోకి వచ్చి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్వాసితులకు ఎల్ఏ ఇవ్వకుండా నాన్చుతున్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు దృష్టి పెట్టాలని కోరుతున్నాం.

ఏ.రాములు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్ నగర్

మహిళలకు మాట ఇచ్చి మరిచారు

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటివరకు ఆ ఊసే లేదు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అని చెప్పారు తప్ప మారుమూల గ్రామాలకు కొత్తగా బస్సుల ఏర్పాటు చేయలేదు. దీంతో మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాపాలన తీరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై వేధింపులు తగ్గుతాయని అనుకున్నాం. కానీ గతం కంటే ఎక్కువగా దాడులు జరగడం దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మహిళలపై వేధింపులు జరగకుండా నిలువరించాలి. లేనిచో ఉద్యమం తప్పదు.

నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి, గద్వాల

ఖజానా లేదని తెల్వదా



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చే హామీల సందర్భంగా ఖజానా లేదన్న విషయం తెల్వదా. అన్ని తెలిసి హామీలు ఇచ్చినప్పుడు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ముఖ్యంగా ప్రజల మద్దతును కోల్పోయింది. ఆర్థికంగా రాజకీయంగా బలహీనపడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం దారులు వెతకాలి. లేనిచో ముందు గడ్డుకాలం ఎదుర్కోక తప్పదు.

శాంతికుమార్, బిజెపి రాష్ట్ర కోశాధికారి

మాది ప్రజా ప్రభుత్వం... మాటలు కాదు చేతలు ఉంటాయి



గత పాలకుల మాదిరిగా మేము ప్రగల్భాలు పలకం. చెప్పిందే చేస్తాము సాధ్యం అయ్యిందే చెబుతాము. ఎన్నిక లకు ముందు ఇచ్చిన గ్యారెంటీలలో 90 శాతం అమలు చేశామనే తృప్తి మాకు ఉంది. మేము నాయకులకు కాదు ప్రజలకు జవాబుదారీగా ఉంటాము. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడే ప్రజలు స్వేచ్ఛ వాయు వులను పీలుస్తున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలను అడిగితే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో వారు చెబుతారు. రెండు లక్షల రుణమాఫీ అయిన వారు ఎంత సంతోషంగా ఉన్నారో వారిని కలిస్తే తెలుస్తుంది. ఇక. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ ఆరోగ్య బీమా ఇలా అనేక పతకాలు అమలు చేస్తున్నాం.

కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే ,నాగర్‌కర్నూల్

హామీల అమలులో విఫలం



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలమైంది. ముఖ్యంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను సీఎం కావడానికి అనేక అబద్ధాలు మాయ మాటలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తేశారు. ఇప్పటివరకు రైతు భరోసా లేదు రుణమాఫీ కాలేదు గ్యాస్ 200 యూనిట్లు పాక్షికంగానే అమలవుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ విధానాన్ని గమనిస్తున్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి నాయకులను అరెస్టు చేయడం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బిఆర్ఎస్ ఉద్యమాలు చేయక తప్పదు.

మర్రి జనార్ధన్ రెడ్డి,నాగర్‌ర్నూల్ మాజీఎమ్మెల్యే

ప్రజా సమస్యలు గాలికి



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసింది. ఇచ్చిన మాటలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోంది. రుణమాఫీ రైతు భరోసా ఇస్తారన్న నమ్మకంతో ఓటర్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారు. ఏడాది పూర్తి అయినా హామీలలో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ప్రజలు ఊహించినంతగా పరిపాలన సాగడం లేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

వార్ల వెంకటయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

- పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్‌వర్ధంతి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవ త్సరాలుగా చాలా మంది నాయకులు, రాజకీయ పార్టీలు విభజించు పాలించు అనే విధంగా పాలన సాగించారని, అన్ని మతాలు, అన్ని కులాలు కలిస్తేనే భారత దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిం హ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ ,సిజె బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఏర్పుల నాగరాజు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పురపాలక సంఘం కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..: అంబేద్కర్68 వ వర్ధంతి కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్పాట్ బిల్డింగ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు మాణిక్య రాజు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ లు మాట్లా డుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగానేమార్చేసి, మన స్మృతిని తేవడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని మండి పడ్డారు. దీనిని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు తిప్పి కొట్టాల న్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ టౌన్ నాయకులు వేణు, మనోహర్, భాస్కర్, ఈశ్వర్,బన్నీ, సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

స్థానిక రైల్వే స్టేషన్ చౌరస్తా లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభలో సామాజికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రత్న భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర ధారి, అంటరానితనం, వివక్షలపై అలు



పెరుగని పోరాటం చేసిన మహనీయుడని వారు అన్నారు.ప్రజా సంఘాల నాయకులు రజక సంఘం నగేష్ కన్జ్యూమర్ పురం ఆకేపోగు ఆడమ్స్ అడ్వకేట్ రాములు అడ్వకేట్ డాక్టర్ నాగయ్య ప్రగతిశీల ప్రజా ఫ్రంట్ నాయకులు పులిజాల రవి కిరణ్ ,పాలమూరు లేబర్ సంఘం గడ్డమీది గోపాల్ ,ఎండి రియాజుద్దీన్ , అశోక్ కుమార్,రాములమ్మ ,వడ్ల రాకేష్ శేఖర్ రజక రిజర్వేషన్ సమితి ఎం నగేష్ భరత్ యాదేశ్ కుమార్ ఎస్ రాజు సత్యం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి : ఏఐటీయూసీ

రాజ్యాంగంలో పొందుపరిచిన పౌర హక్కులు సంక్షేమ ఫలాలు అందరికీ అందినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నిజమైన నివాళులని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. భారత రత్న రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మెడికల్ యూనియన్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో వివిధ విభాగాల వైద్య సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నేతలు , వివిధ విభాగాల సిబ్బంది కార్మికులు గోపాల్ నాయక్, వెంకటేష్, ఖాదర్ పాష, దేవానంద్, నాగరాజు ,కేశవులు, యుగేందర్ రెడ్డి, రాఘవేందర్ గోపాల్, శ్రీను, రాజు, మహేష్, శ్రీదేవి, పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్య





క్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ వెంకట్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, గణేష్ నాయక్, విజయ్ పాల్గొన్నారు.

జడ్చర్ల : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ జడ్చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయం మార్కెట్ బాగేవల్లి సంఘం కార్యాలయం ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య, శ్యాంసుందర్, అంజనమ్మ, భాగ్యమ్మ నాగేందర్, ధరాస్ ఖాన్, డీసీఎం బాబా పాల్గొన్నారు.

జడ్చర్ల: అంబేద్కర్ కు ఘన నివాళులు భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిగ్నల్ గడ్డ అంబేద్కర్ సర్కిల్లోఅంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్‌కోనేటి పుష్ప లత నర్సింహులు, వైస్‌చైర్మన్ రామ్మోహన్, పాల్గొన్నారు.

మిడ్జిల్ :మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బుచ్చయ్య, ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ కంచనపల్లి నరసింహులు, నిరంజన్, మండల విద్యాధికారి సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మోహన్, సరస్వతి ,జోసెఫ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శ్రీధర్, శివ ప్రసాద్, ఆంజనేయులు, జంగయ్య, శేఖర్, పాండు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి : మనువాదులు నిమ్న జాతులకు రక్షణ కల్పించే భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్ని దివిటి పల్లి డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు అన్నారు. శుక్రవారం దివిటి పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డమీది గోపాల్, రాఘవేందం గౌడ్, రాజకుమార్, రామాంజ నేయు లుహాజీ, సుమన్,ఆనంద్,మహమూద్, పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -జడ్చర్ల



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల మండలంలోని పెద్ద ఆదిరాలలో 35 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే గారి కానుకగా బూట్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈరోజు పెద్దఆదిరాల గ్రామంలో 35 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ కింద అదనంగా 25 లక్షల సాంక్షన్ చేయాలని ప్రపోజల్ పెట్టడం జరిగిందన్నారు. మార్చి తర్వాత నియోజకవర్గానికి మరిన్ని నిధులను తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారి అమ్మమ్మ గ్రామమైన పెద్దాఆదిరాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి తాండలకు లింకు రోడ్లు శాంక్షన్ చేయిస్తానని చెప్పారు.నేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు ఉచితంగా అందిస్తున్నామని గుర్తు చేశారు. విద్యార్థులు విద్యాభ్యాసాన్ని సక్రమంగా అభ్యసించి మంచి ప్రయోజకులు కావాలని కోరారు.

సంక్షేమ పథకాల అమలుతోనే ప్రజలు సుభిక్షం




నవాబ్ పేట : గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చేయడమే ధ్యేయం అని ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి లోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కుచూర్ గ్రామంలో నూతనంగా 12 లక్షలతో నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన,కారుకొండ గ్రామంలో 2 కోట్లతో వేస్తున్న రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డుకు శంకుస్థాపన. తీగలపల్లి గేటు దగ్గర 4 కోట్లతో వేస్తున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.నవాబ్ పేట్ మండల కేంద్రంలో 89 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు కు శంకుస్థాపన.కేశవరావుపల్లిలో నూతనంగా 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన.చౌడూరులోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 లక్షలతో నిర్మిస్తున్న టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ వాసు యాదవ్ కోట్ల రాజేష్ శ్రీహరి రాజశేఖర్ నవాజ్ రెడ్డి బాబర్ భూపాల్ రెడ్డి వెంకటేష్ గౌడ్ రవిందర్ రెడ్డి ఖాజామైనోద్దీన్ శంకర్ నాయక్ అంబదాస్ నాయక్ పాల్గొన్నారు.

బస్సు ఒకటే.. ప్రయాణికులు అధికం

- ఇబ్బందుల్లో పాఠశాల విద్యార్థులు.

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని వయా ఉత్యాల నవాపేట వెళ్లే బస్సుఉదయం ఒకటే ప్రయాణికుల సైతం పాఠశాల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ఐదునర గంటలకు వెళ్ళగా మళ్లీ తొమ్మిది గంటలకు పాఠశాల విద్యార్థుల సహితంప్రయాణికులు ప్రయాణికు లు పలు ఇబ్బందులు పడుతున్నారు 7:30 గంటలకు ఒక బస్సును బస్సు లు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహి ళలకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించడంతో మహిళా ప్రయాణికులు కోసం వేచి చూస్తున్నారు.

విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదగాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కరాటేలో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదగాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత అన్నారు. డెక్కన్ అకాడమీ అఫ్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన హైదరాబాద్ యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగే మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్ షిప్ కు జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు ఎంపికయ్యారు.. శుక్రవారం స్థానిక మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో విద్యార్థులను ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత అభినందించారు. పీఆర్టీయూ మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షులు మహ్మద్ అతహర్ అహ్మద్, కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషాఖాద్రీ ,విభాగాల్లో అర్ష జమీల్, హుజెఫ్ షరీఫ్, సాబేర్ పాషా,సాయి ప్రణీత్‌కుమార్,మహమ్మద్ షరీఫ్, సోఫియాన్ అలీ, అమాన్‌అలీ, నిఖిల్, తనీష్, సయ్యద్ ఖాజా నబీల్, అదిబ్‌అలీ, ఖీజ్ర, ఆయేషా,అజ్మత్ ఫాతిమా, హఫ్స, ఆఫియా ఫాతిమా, హుమేరా, మహమ్మద్ అనస్, మహమ్మద్ ఇబ్రెజ్, మహమ్మద్ బిలాల్ అజం పోటీ పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జాకీర్, కింగ్ షోటోకాన్ చీఫ్ ప్యాట్రన్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బాలు మహేందర్, తిరుపతయ్య పాల్గొన్నారు.

నేడు ఆటో బందు జయప్రదం చేయండి :ఆటో డ్రైవర్ల జేఏసీ పిలుపు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, శనివారం బందును జయప్రదం చేయాలని ఆటో యూనియన్ జేఏసీ నాయకులు కోరారు.శుక్రవారం అడ్డాలలో జరిగిన ప్రచారంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంవత్సరానికి 15000 తక్షణ ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన ఆటో డ్రైవర్లకు 5000 పెన్షన్ ఇవ్వాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం 2019 మోటార్ వెహికల్ చట్టం అమలైనచో, ఆటో డ్రైవర్లు ఎవరు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన మోటారు వెహికల్ చట్టాన్ని ఉపసంహరించాలన్నారు.శనివారం రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని ఆటో డ్రైవర్లకు ప్రజానీకానికి ఆటో జేఏసీ నాయకులు నల్లవెల్లి కురుమూర్తి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, టియుసిఐ జిల్లా నాయకులు సి. వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు రాజు, నాగేష్ ,శ్యాంసుందర్, వీరేష్, ఫాజిల్ ,నరేష్ మహబూబ్, యాదయ్య, మాసయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | డిసెంబర్ 07. 2024 | www.navatelangana.com

అసంక్రమిక వ్యాధుల క్లినిక్ పునర్వ్యవస్థీకరణ పనుల పరిశీలన



నవతెలంగాణ వనపర్తి రూరల్

జిల్లాలో అసంక్రమిక వ్యాధుల క్లినిక్ పునర్వ్యవస్థీకరణ పనులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అల్లే శ్రీనివాసులు, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి రామచంద్రరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ. జిల్లాలో ఎన్సీడీ క్లినిక్‌ను పునర్వ్య వస్థీకరణ చేయుట ద్వారా జిల్లాలోని అసంక్రమిక వ్యాధుల బారిన పడిన వారిని ఈసీజీ, టుడి ఎకో లాంటి పరీక్షలను నిర్వహించి మెరు గైన ఆరోగ్య సేవలను అందించడానికి వీలవుతుందని ఆయన అన్నారు. ఆయన వెంట జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు మహేశ్వర చారి ,కొండ శ్రీనివాస్, నర్సింగ రావు ఉన్నారు.

కాంగ్రెస్ యూత్ మండలాధ్యక్షులకు అభినంధనలు



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాల నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ శుక్రవారం అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన యూత్ కాంగ్రెస్ పలితాలలో నైపుణ్యంతో కృషి చేయడం హర్షణీయ మన్నారు.అనంతరం దేవరకద్ర మండల యూత్ అధ్యక్షులు బన్ని,కొత్తకోట మండల యూత్ అధ్యక్షులు జయప్రకాష్, అడ్డాకుల మండల యూత్ అధ్యక్షులు నసీర్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జానకి రామ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.యువతను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలని సూచించారు.కార్యక్రమంలో నాయకులు మారెన్న, మహేష్,క్రాంతి కుమార్ గౌడ్, కావలి అశోక్,బాను చందర్,రవి తదితరులు పాల్గొన్నారు.

లేఅవుట్ ప్లాట్ల అనుమతిలో ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి : కలెక్టర్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

లేఅవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు , తో కలిసి లేఅవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. లేఅవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్టంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు.కమిటీలో ఉన్న మునిసిపల్ శాఖతోపాటు రోడ్లు భవనాలు ,పంచాయతీరాజ్, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో సైట్లు పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్‌లైన్ల ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందని వారు అన్నారు. శుక్రవారం కమిటీ ముందుకు వచ్చిన లేఅవుట్ల దరఖాస్తులను వారు పరిశీలించారు. సీసీ రోడ్లు పార్కులు మెయిన్ రోడ్డు కనెక్టివిటీ రోడ్లు వేశారా లేదా అని పరిశీలించారు. క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని మున్సిపల్ ఇంజ నీర్ అధికారులకు వారు సూచనలించారు.తర్వాత పూర్తి నివేదికనను సమర్పించాలని వారన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ఇం జనీర్ మల్లయ్య, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ అధికారులు,మున్సిపల్ అధికారులు, డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల మహాధర్నాను విజయవంతం చేయండి

- రాష్ట్ర కమిటి సభ్యుడు కోటకొండ చెన్నయ్య



నవతెలంగాణ - మదనాపురం

ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర జరిగే వికలాంగుల మహాధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర సభ్యుడు కోటకొండ చెన్నయ్య అన్నారు.శుక్రవారం మదనా పురం మండల కేంద్రంలో ఆయనమాట్లాడారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వికలాంగులకు 6000 పెన్షన్ పెంచి ఆదుకుంటామని చెప్పి హామీని నేటికి అమలు చేయలేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన కూడా చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 10 వ తేదీన ధర్నాను చేపట్టడం జరిగిందన్నారు.ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వెంకట్,కార్యదర్శి అడివన్నతో సహా ముఖ్యులు హాజరవుతానని వెల్లడించారు.మండలంలోని వికలాంగులందరూ మహా ధర్నాకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నందు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి వనపర్తి జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి వై మాట్లాడుతూ ఈ రిలే నిరాహార దీక్ష రాష్ట్ర సంఘం పిలుపుమేరకు తలపెట్టడం జరిగిందన్నారు. ఈ నిరాహార దీక్షలు ఆరు ఏడు తొమ్మిది మూడు రోజులపాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మా డిమాండ్లను పరిష్కరించాలని వారన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.

- ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ



నవతెలంగాణ పెబ్బేరు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారాలు చేయాలని పెబ్బేరు ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తెచ్చి మరి విద్యార్థుల కడుపులు నింపుతున్నారని తెలిపారు. కార్మికుల పెండింగ్ బిల్లులు మాత్రం ఎనిమిది నెలల నుంచి ఇవ్వడం లేదని ఆరోపించారు.పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయా లన్నారు. గుడ్లకు మార్కెట్లో ఏడు రూపాయలు ధర పలుకుతుందని ప్రభుత్వ మాత్రం కార్మికులకు ఐదు రూపాయలు మాత్రమే అందజేస్తుందన్నారు. ప్రభు త్వమే గుడ్లను ఉచితంగా సరఫరా చేయాలన్నారు.రాజకీయ వేధింపులు. అక్రమ తొలగింపులు అరికట్టాలని తెలిపారు. కార్మికులకు కనీస వేతన 26000/- ఇవ్వాలని. పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారికి పని భద్రత కల్పించి పర్మినెంట్ గా వారినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ జయరాములు కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి, పద్మ, గోవిందమ్మ శ్రీదేవి, సరోజ, శేషమ్మ అనురాధ ,మహేశ్వరి, శారద, మన్నెమ్మమహిముదా, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకలకు నాయకుల హాజరు

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చుక్క శివశంకర్ అన్న,వదినమ్మ చుక్క నరసమ్మవెంకటన్న నూతన గృహ ప్రవేశ వేడుకకు మాజీ జెడ్పీటిసి మహానంది కృష్ణయ్య యాదవ్ ,మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు శుక్రవారం హాజరైయ్యారు.ఈ సందర్భంగా పూజలు చేశారు.అదేవిదంగా ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్ గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మాజీ సర్పం చులు రామన్ పాడ్ కురుమూర్తి,గోపన్ పేట ఆంజనే యులు, గోవిందహల్లి శ్రీనివాసులు,నాయకులు అనిమోని మాసన్న యాదవ్,సత్యం యాదవ్, మనోజ్ కుమార్,మదనాపురం బీఆర్ఎస్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,ప్రవీణ్ చారి,మన్యం యాదవ్, మాసన్న తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ
- ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన అంబేద్కర్‌కు నిజమైన నివాళి



ఆత్మకూరులో మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ

నవతెలంగాణ - ఆత్మకూరు

ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవనంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం జాన్ వెస్లీ ప్రసంగిస్తూ ప్రభుత్వ రంగంలో ప్రస్తుతం కొనసాగుతున్న రిజర్వేషన్లు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దమనకాండ తీవ్రంగా కొనసాగుతున్న అవి నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వ పూర్తిగావిఫలం చెందిందని ఆయన దుయ్యబట్టారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బందు పథకంలో భాగంగా దళితు కుటుంబానికి 10 లక్షల ఇస్తానన్న హామీ కొంతమందికి దక్కిందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల దళిత బందు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో ఉన్న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ పరిసరాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ పట్ల సుప్రీం తీర్పు అమలు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో వర్గీకరణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎన్నోఏండ్లు గా పెండింగ్లో ఉన్న ఎస్సీల లోన్లను వెంటనే గ్రౌండింగ్ పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళితులకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేకంగా 2000 ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు చెల్లించాలన్నారు.బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను తుంగలో తొక్కే విధంగా చూస్తున్నదని. రిజర్వేషన్లను తొలగించాలని చూస్తుందని ఆరోపించారు.కార్యక్రమంలో కేవీపీఎస్ ఉపాధ్యక్షులు శ్యాంసుందర్.మండల ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్. అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ఎస్ గోపి. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్. టీఎస్ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రైతు సంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్, సీఐటీయూ జిల్లా నాయకులు బుచ్చన్న, రంగన్న నిశాంత్, టైలర్ కురుమన్న పాల్గొన్నారు .



వీపనగండ్లలో..

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి , కల్వరాల్ల పలు గ్రామాలల్లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కల్వరాలలో అంబేద్కర్ చిత్రపటానికి నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ గోవర్ధనగిరిలో రైతు సంఘం, కేవీపీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి కేవీపీఎస్ మండల నాయ కులు రవి ప్రసాద్, రైతు సంఘం మండల కార్యదర్శి ఎండి మహబూబ్ పా షా పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయ కులు ఖాజా హుస్సేన్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు మదగం శ్రీనివాసులు, కేవీపీఎస్ నాయకులు భాస్కర్, కిరణ్ వెంకటయ్య, కల్వరాళ్ల గ్రామస్తులు హుస్సేన్, నరసింహ, పెంటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ వనపర్తి రూరల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కచ్చితంగా ఉండాలనీ రాజ్యాంగ ముసాయిదాలో చేర్చిన వ్యక్తి అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, స్వేచ్ఛగా రాజ్యాంగ ఫలాలను అందుకునేలా తీర్చిదిద్దారని ,విద్య, వైద్యం, ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు, రిజర్వేషన్లు ఉన్నాయి కాబట్టే చాలామంది అభివృద్ధి ఫలాలు అందుకుంటున్నారని ఆయన అన్నారు ఆయన. ఆయన చేసిన సేవలు ప్రపంచానికి ఆదర్శనీయమని ఆయన మూలంగానే నేడు ఎంతోమంది ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నారని, ఇంకా ఈ రోజుకి చాలామందికి రాజ్యాంగ ఫలాలు అందడం లేదని ప్రతి ఒక్కరు రాజ్యాంగంలోని చట్టాలను తెలుసుకొని వాటి ప్రకారం నడుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ కృష్ణయ్య సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు ఉన్నారు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలె శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీలు రాజకీయంలో ముందుకు దుసుకెళ్తున్నారని తెలిపారు. చిన్న చిన్న రాష్ట్రాల వల్ల అభివృద్ధి సాధ్యమైతుందని వారన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కృష్ణ, నాగన్న యాదవ్ ,జాత్రు నాయక్ ,ఇమ్రాన్, సూర్య వంశం గిరి,సయ్యద్‌జమీల్,మంద రాము, చిట్యాల రాము, ఆరిఫ్,జానంపేటశ్రీను,ఈరపోగు మన్నెం పాల్గొన్నారు.



గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్



నవతెలంగాణ- వనపర్తి రూరల్

గ్రామీణ ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం నాడు గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి ప్రతిరోజు రోగులు ఎంత మంది వస్తున్నారని వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. అత్యవసర మందుల నిలువలు సరిగ్గా అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో స్తున్న పరీక్షలపై ఆయన ఆరా తీశారు. వైద్య పరీక్షల రిపోర్టులు సకాలంలో అందజేయాలని ఆయన సూచించారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన ప్రసూతి వార్డును సందర్శించి వసతుల్ని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వరి కొనుగోలు కేంద్రాలకు రైతులు దాన్యం తెచ్చిన వెంటనే రిజిస్టర్లలో నమోదు చేయాలని ఏ రైతు ఎంత ధాన్యం తీసుకొస్తున్నారని వివరాలను రిజిస్టర్లలలో రాయడంతో పాటు తూకం వేసి సేకరణ జరిగిన తర్వాత ట్యాబ్ ఎంట్రీ కూడా పక్కగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు తేమశాతాన్ని చెక్ చేసి నిర్ధారించిన నెంబర్ వచ్చిన వెంటనే తూకం వేసి మిల్లులకు పంపాలని ఆయన అన్నారు. ధాన్యాన్ని మిల్లులకు పంపిన తర్వాత వెంటనే ట్రాక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందా నాయక్, ఒతహసీల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవో, వైద్యాధికారులు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

యాప్ లో సర్వే పకడ్బందీగా చేయాలి:కలెక్టర్



అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధి చేకూరాలనె ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇండ్లు సర్వే అప్ ను ప్రభుత్వం ప్రారంభించిందని. యాప్ లో సర్వే పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే నిర్వాహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అర్హులైన నిరుపేదలకి ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధి చేకూరాలని ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇండ్లు సర్వే అప్ ను ప్రభుత్వం ప్రారంభించిందని ఆయన అన్నారు. ఈయాప్ సర్వేను పకడ్బందీగా చేయాలని ఆయన సూచించారు. ప్రజా పాలనలో ఎవరైతే ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారో వారందరినీ ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే చేయాలని ఆయన ఆదేశించారు.శనివారం నుంచి సర్వే ప్రారంభించాలని ఆయన ఆదేశించారు ఎలాంటి తప్పులు లేకుండా ఈ సర్వేను పూర్తి చేయాలని, రాబోయే 15 నుంచి 20 రోజుల్లో ఈ సర్వేను పూర్తి చేయాలని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూర్చడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. సర్వేకు సంబంధించి యాప్ లో ఏవైనా సమస్యలు ఉంటే ఈ డి ఎం కు సంప్రదించాలని ఆయన సూచించారు.ప్రతి సర్వేయర్ ప్రతిరోజు 20 నుంచి 30 అప్లికేషన్లను సర్వే చేయాలని ఆయన అన్నారు.ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు,ఎంపీ వొలుసర్వే ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించాడు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అద నపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జెడ్పిసీఈవో యాదయ్య, డిఈ హౌసింగ్ ,ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు ,ఎంఆర్ఓలు, ఎంపీవోలు,పంచాయతీసెక్రటరీలు ,ఇతర అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

కోడింగ్ పాఠశాలను ప్రారంభం



నవతెలంగాణ వనపర్తి రూరల్

గోపాల్పేట కేజీబీవీ కోడింగ్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనప కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లు ప్రారంభించారు .శుక్రవారం గోపాల్ పేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కోడింగ్ పాఠశాలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కలిసి ప్రారంభించారు కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ కోర్సులు నేర్చుకునే అవకాశం కల్పించారు .విద్యార్థులు పైతాన్ కోడింగ్ నేర్చుకోవడానికి వీలుగా తరగతి గదిలో కంప్యూటర్లతో పాటు డిజిటల్ పోర్టును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు ఇప్పటినుంచి సాంకేతిక పరిజ్ఞానం పై పట్టు పెంచుకోవాలని ఆన్లైన్ ద్వారా మూడు నెలలపాటు పైతాన్ కోడింగ్ నేర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు సందేహం ఉన్న ఈ లైవ్ స్ట్రీమింగ్ లో ట్రైన్ లను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కోడింగ్ పాఠశాల ద్వారా అందరూ ప్రోగ్రామింగ్ నేర్చుకోవాలని ఆయన అన్నారు. మూడు నెలల పాటు నేర్పించి ఈ కోర్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు కోర్సు పూర్తయిన అనంతరం ఇందులో పట్టు సాధించిన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని కోర్సులో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఇంటర్నెట్ షిప్ అవకాశం కూడా లభిస్తుందని అందరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు అనంతరం పాఠశాలలోని వంట సామగ్రిని భద్రపరిచే గదిని పరిశీలించారు వంట సామాగ్రి నాణ్యతగా ఉన్నాయో లేదో పరిశీలించారు. సామాగ్రి వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలో దించుకోవాలని .అది కూడా రిజిస్టర్ లో తప్పకుండా నమోదు చేయాలని ,విద్యార్థులకు వంటలు రుచికరంగా చేయాలని, వంటలు పూర్తయిన తర్వాత సూపర్వైజర్లు తిన్న తర్వాతనే విద్యార్థులకు వండ్డించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ గని ,జిల్లా వ్యవసాయ అధికారి గోవిందా నాయక్ ,డిసిసి ఓ సుబ్బలక్ష్మి ,తహసీల్దార్ తిలక్ రెడ్డి ,ఎంపీడీవో, ఎంఈఓ ,అధికారులు ,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఏరియా లేబుల్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవ తెలంగాణ- పెబ్బేరు

అంబేద్కర్ ఏరియా లెవెల్ ఫెడరేషన్ లో శుక్రవారం ఎన్ను కున్నారు. సంఘానికి నూతనంగా గుర్రంగడ్డ వసంత అధ్యక్షురాలుగా, గంధం లలితమ్మ కార్యదర్శిగా, వట్టి ఉమా కోశాధికారిగా ఎన్నుకున్నారు. గతం లీడర్లు ఇరవై సంవత్సరాలుగా వాళ్లే ఉన్నందుకే లీడర్ల ను మార్పు చేశామని పెబ్బేరు పట్టణ రెండవ వార్డ్ కౌన్సిలర్ అకమ్మ ఒక ప్రకటనలో తెలిపార. అనంతరం వారికి శాలువా పూలమాలతో సన్మానించారు.

హైస్కూల్ భవనం నిర్మాణం చేయాలని కలెక్టర్‌కు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ వనపర్తి రూరల్

పానగల్ మండలం రేమద్దుల గ్రామంలో హైస్కూల్ భవన నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎండి జబ్బర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2021- 22 లో మన ఊరు మనబడి స్కీం క్రింద నూతన స్కూల్ భవన నిర్మాణం కోసం 69 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.

నాసిరకమైన నిర్మాణం జరుగుతుండగా పంచాయతీరాజ్ ఈ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా అపనులను పరిశీలన చేసి ఆపడం జరిగిందన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన ఊరు మనబడి స్కీమ్ రద్దు కావడం జరిగిందని తద్వారా అట్టి నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు. దీనివల్ల విద్యార్థులకు క్లాస్ రూమ్ లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని, వంటగది నిర్మాణం జరగలేదని మధ్యాహ్న భోజనానికి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కావున విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసి వెంటనే పాఠశాల నూతన భవన నిర్మాణం చేయాలని ఆయన కోరారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూర్ అమరచింత పట్టణ మండల కేంద్రాలలో కేంద్రాలలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ మార్కెట్ శ్రీహరి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అమరచింత పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయం నందు మండల పరిధిలోని మంజూరైన షాది ముబారక్ ,కళ్యాణ్ లక్ష్మి 53 చెక్కులను లబ్ధిదారులకు ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ వైస్ చైర్మన్ గోపి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, పాల్గొన్నారు.

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహులు గౌడ్, బోయ బాలయ్య, రఫిక్, వెంకట్ నరసింహారావు, రంగన్న, వడ్డే వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నర్మద, గ్రామ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణంలోని గొల్ల కురువలు ప్రతి సంవత్సరం నిర్వహించే ఎల్లమ్మ దేవత స్థలాన్ని కబ్జాకు గురైనట్లు కురవ గొల్ల కులస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అట్టి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వోకు ఫోన్ ద్వారా ఇట్టి భూమిని సర్వేనెంబర్ 421లో 15 గజాల భూమి సంబంధించి సర్వే చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని కోరారు.

మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఇస్తున్న మాట ప్రకారం అన్ని పథకాలు అమలకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకలో మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన చుక్క నరసమ్మ వెంకటన్న నూతన గృహ ప్రవేశ వేడుకకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం హాజర య్యారు.ఈ సంద ర్భంగా కుటుంబ సభ్యులను పలుకరించి నూతన ఇంటిలో పూజలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ చుక్క శివశంకర్ తో పలు విషయాలపై ముచ్చటించి చర్చించారు.కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | డిసెంబర్ 07, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

• సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

అచ్చంపేటలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగే నాగర్‌కర్నూల్ సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను మండల ప్రజలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. జటప్రోలు గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సమావేశం ఎస్.హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరవుతున్నారని తెలిపారు. గత మూడేళ్ల కాలంలో ఈ జిల్లాల్లో చేసిన ఉద్యమాలు పోరాటాలు సమీక్ష చేసుకుని భవిష్యత్తు మూడేళ్ల కాలం చేయాల్సిన కర్తవ్యాలను రూపొందించి కార్యచరణ రూపొందిస్తామని వారు అన్నారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, వేలాది మందితో భారీ బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని వారు అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బి.శ్రీనివాసులు, ఎల్ల గౌడ్, మధు, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక..

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తిమ్మాజీపేట మండలనికి శనివారం నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు షేక్ ముబారక్, దామోదర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో సబ్సిడీ ద్వారా మంజూరైన స్ప్రింక్లర్లను రైతులకు అందజేస్తారు.అనంతరం 12గంటలకు పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన పీహెచ్‌సీ కేంద్రానికి శంకుస్థాపన చేస్తారు.కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గణితం సులువుగా నేర్చుకోవాలి : డా.అనంతప్ప



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో శుక్రవారం గణిత అవధాని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ అనంతప్ప గణిశాస్త్రంపై అవగాహన కల్పించారు. జ్ఞాపకశక్తి ఎలా పెంపొందించుకోవాలో, గణితాన్ని ఎలా సులభంగా నేర్చుకోవాలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు గణితాన్ని ఎంతో సులువుగా నేర్చుకోవచ్చని, గణితం గురించి తెలిస్తే గణితమే చాలా ఈజీగా ఉంటుందని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాఘవేందర్, ఉపాధ్యాయులు డాక్టర్ అనంతప్పకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముగింపు సమావేశానికి విద్యార్థి సంఘం ప్రధాన వక్తగా రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, వక్తలుగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌లు హాజరయ్యారు. క్రీడా పోటీలలో, వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథి చేత బహుమతుల అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు చందు, బీరయ్య, మోడల్ స్కూల్ పీటీ రవి, స్పోర్ట్స్ ఇంచార్జ్ మల్లేష్ పాల్గొన్నారు.

ఏబీసీడీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతాం

• ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ



నవతెలంగాణ-వెల్దండ

సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఏబీసీడీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజు మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన భవనంలో పోలే రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ కులస్తుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. త్వరలోనే కల్వకుర్తిలో మాదిగ కులస్తులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడిలకు లొంగకుండా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏబీసీడీ వర్గీకరణను అమలు చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మబ్బు సాయిలు, రామస్వామి, జంగయ్య, మబ్బు రామరాజు, జంగయ్య, వెంకటయ్య, హరికృష్ణ, అశోక్, వెంకటయ్య, నాగేష్, పుల్లయ్య, అంజయ్య, చంద్రశేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాచుర్‌లో పశువైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని రాచూరు గ్రామంలో శుక్రవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి జీవీ.రమేష్ పశువైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్య శిబిరానికి వచ్చిన పశువులకు పశువైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ పండిట్ రెడ్డి, డాక్టర్ పద్మజ, డాక్టర్ అరుణ, డాక్టర్ రాంసింగ్, విజయ డైరీ మేనేజర్ ప్రియాంక, టీఎంసీ వెల్దండ చైర్మన్ యాకూబ్, సూపర్వైజర్ కృష్ణ, అధ్యక్షులు జంగయ్య, పర్వతాలు, లింగమయ్య రైతులు రేవల్లి రంగయ్య, గొసుల సాయిలు, అన్నె ప్రశాంత్, నమ్ము వెంకటయ్య, పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, వెంకన్న, ఫనిందర్ రెడ్డి, నరసింహ, తిరుపతయ్య, బాలు, మొగులయ్య, సాయిబాబా, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వ మరమత్తు పనుల పరిశీలన



వెల్దండ : మండల పరిధిలో తెగిన కేఎల్ఐ కాల్వ మరమ్మత్తు పనులను ఈఈ శ్రీకాంత్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్దండ మండలం బర్కత్‌పల్లి గ్రామ శివారులో తెగిన కేఎల్ఐ కాలవను, మండల కేంద్ర సమీపంలోని లక్ష్మీపురం చెరువు సమీపంలో గండిపడిన కేఎల్ఐ కాల్వ మరమత్తు పనులను ఈఈ శ్రీకాంత్ పర్యవేక్షించారు. కాలువ గండి పనులను త్వరగా పూర్తిచేసి చివరి ఆయకట్టుకు నీరందిం చేందుకు కృషి చేస్తామన్నారు.

ఎర్రవెల్లి పాఠశాల ఉపాధ్యాయునికి షోకాజ్ నోటీసు

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ ఉమ్మడి మండల పరిధిలోని ఎర్రవెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్ రెడ్డికి అనుమతి లేకుండా పాఠశాలకు గైరాజరైనందుకు షోకాస్ నోటీసు అందించినట్లు వెల్దండ ఎంఈఓ చంద్రుడు తెలిపారు. శుక్రవారం వెల్దండ మండల విద్యాధికారి చంద్రుడు ఆకస్మిక తనిఖీలో భాగంగా ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా, ఎంజీ కాలోని తండా, సీలోని బండ తండా, లింగారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఎర్రవల్లి తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్ రెడ్డి ఎలాంటి అనుమతి లేకుండా పాఠశాల విధులకు గైర్హాజరైనందున ప్రధానోపాధ్యాయుడికి షోకాస్ నోటీసులు ఇవ్వడంతోపాటు



ఒకరోజు జీతం కట్ చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించినట్లు తెలిపారు. ఎంఈఓ వెంట సీఆర్పీ పెంటయ్య ఉన్నారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి

• జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

గ్రామస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్' క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. శుక్రవారం సీఎం కప్ పోటీల సన్నద్ధతపై జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. జిల్లా స్థాయి విజేతలకు ఈ నెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్‌కి సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామీణస్థాయి క్రీడలను బలోపేతం చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారన్నారు. గ్రామ, మండలస్థాయి క్రీడలను తప్పనిసరిగా క్రీడా మైదానాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు.



అందుకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని డీపీఓను ఆదేశించారు. క్రీడల నిర్వహణకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో వినియోగించుకునే వెసులుబాటును కల్పించాలని డీఈఓకు సూచించారు. జిల్లాస్థాయిలో నిర్వహించే క్రీడలను నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్‌లలో నిర్వహించే ఆయా క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ కమిషనర్లతో చేయించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిల్లో 36 క్రీడా అంశాల్లో పోటీలు ఉంటాయని డీవైఎస్‌వో సీతారాం నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో రమేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్,నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్‌కుమార్, పాఠశాల క్రీడల నిర్వహణ కార్యదర్శి పాండు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ అమరేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి







నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో, జటప్రోలు గ్రామంలో అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం వారికి పూలమాల వేసి నివాళలు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశం కోసం వెనుక బడిన కులాల కోసం సర్వ సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషి ఎలకట్టలేనిదని వారన్నారు. దళిత ఐక్యతతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించిన అంబేద్కర్ ఆలోచనను కూనీ చేయడానికి కుట్రలు చేస్తున్న వారిపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, కేశవులు మండల కన్వీనర్ అవుట ఎర్ర శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, రాజేష్, నాయకులు మూలేకుమార్, కేశవులు, నాగేటి మోహన్, బిజ్జ రవి, భరత్ చంద్ర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలం సింగవరం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు డి.ఆదిలక్ష్మి, సింగవరం గ్రామ మాజీ సర్పంచ్ డి.చంద్రమ్మ మహిళలు సుజాత, మమత, అలివేల, దేవమ్మ, రాములమ్మ సరోజ, మహేశ్వరి పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం బాబా సాహెబ్ డాక్టర్ భీంరావు అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల లోని యువజన సంఘం నాయకులు ఆయా పార్టీల నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి, మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయా యువజన సంఘాల నాయకులున్నారు.

ఊరుకొండ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ నాయకులు, జై భీమ్ యూత్ సభ్యులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు గుడిగానిపల్లి, ఇప్ప పహాడ్, తదితర గ్రామా ల్లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఊరుకొండ, గుడి గానిపల్లి, రామ్‌రెడ్డిపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వీరాస్వామి మాదిగ, జై భీమ్ ఊరుకొండ అధ్యక్షులు పోలే భాస్కర్, సభ్యులు కుమ్ము రాజయ్య, కొమ్ము శ్రీను, వరప్రసాద్, రాధాకృష్ణ, కృష్ణయ్య, బాలకృష్ణ, బీజేపీ మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, రుక్మారెడ్డి, ఇద్దయ్య, రాములు, మురళి, రమేష్, ఆంజనేయులు, వడ్డే కృష్ణయ్య, కాటిక వెంకటయ్య,బాలస్వామి రామచంద్రయ్య ఉన్నారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట, గోరిట, చేగుంట తదితర గ్రామాలలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అని అన్నారు. అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దళిత సంఘం నాయకులు ఉన్నారు.

వంగూరు : రాజ్యాంగం సృష్టికర్త అయినటు వంటి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ యొక్క ఆశయాలను మరువద్దని శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూల మాలవేసి ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన ఎంతో మంది పేదలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నంది కృష్ణయ్య, ప్రజా సంఘాల రాష్ట్ర కార్యదర్శి మబ్బు మల్లేష్, మాల మానాడు సీనియర్ నాయకులు కృష్ణయ్య, శేఖర్, అశోక్, బాలస్వామి, సాయిలు, మహేష్, వెంకటయ్య ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పలు సంఘాల నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పెద్ద కొత్తపల్లి అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తగిలి వెంకటస్వామి, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చపోతు శంకర్, ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ సల్వాది వెంకటయ్య కవి, గాయకుడు డాక్టర్ గాదరి చంద్రశేఖర్, బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నిడుగొండ కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మల్లికార్జున్, బహుజన కళాకారుడు రామ్ కోటి, గండు వెంకటయ్య, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గడ్డం సుభాష్ కోశాధికారి గడ్డం కుమార్, జిల్లా నాయకులు గడ్డం యాదగిరి (కళాకారుడు) గడ్డం నరహరి పాల్గొన్నారు. అలాగే దేవుని తిరుమలాపూర్‌లో బొల్లె విష్ణు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యం, కేశంపేట దేవేందర్, విద్య, శివ, బాబు, విద్య చంద్రయ్య, వెంకటయ్య, బొల్లె అశోక్ పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో రజక వృత్తుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పెద్దాపురం షాలిశ్వర్, ఇంద్రకంటి బాలస్వామి, సుంకరి గోపాల్, శంకర్ ఉన్నారు.











వరి కొనుగోలు కేంద్రాలను సందర్శన



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్, ఆదిరాల గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు ఆకస్మిక తనకి చేశారు. రైతులకు ఇలాంటి ఇబ్బందులు కాకుండా, తూకాలలో తేడా రాకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినిలకు మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట డీసీఎస్ఓ శ్రీనివాసులు, స్థానిక తహసిల్దార్ జేకే. మోహన్, డిప్యూటీ తహసీల్దారులు రమేష్ నాయక్, హేమలత, రాఘవేంద్ర, ఆర్ఐ శివకృష్ణ తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ ఉమ్మడి జిల్లా మేనేజర్ అత్తమ్మ మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామానికి చెందిన పగడాల రాములమ్మ ఆకస్మికంగా మృతి చెందారని స్థానిక మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, కుటుంబీకులు తెలిపారు. మృతురాలి కుమార్తె భర్త ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నవతెలంగాణ మేనేజర్ కార్తీక్ పని చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు శ్రేయో భిలాషులు కోరారు.



నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం నుంచి యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎంపికైన, అధ్యక్ష, ఉపాధ్యక్ష తాలూకా ప్రధాన కార్య దర్శి, పదవులకు, ఎంపికైన వారిని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శనివారం అభినందించిన శాలువా లు కప్పి సన్మానించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతం కోసం సేవా భావంతో పని చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి విజయాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట చౌటబెట్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు ఇక్బాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండలంలోని జిల్లెల్ల గ్రామంలో గుమ్మకొండ చిన్న రాములు ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అతని కుమారుడు జలెందేర్‌కు రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని, అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్, వైస్ చైర్మెన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎముక శ్రీహరి, నాయకులు పెరుమాళ్ల శ్రీశైలం, మొక్తాల బాల్ జంగయ్య, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, డొక్కా జంగయ్య, నాప మల్లయ్య, కుమ్మరి శ్రీరాములు, ఎముక రాము, చిక్కొండ శ్రీశైలం, డొక్కా బాల్ రాజ్, గుమ్మకొండ వెంకటయ్య, ఎముక జంగయ్య, పిప్పల్ల బుచ్చయ్య, పెరుమాళ్ల అంజనేయులు, గుమ్మకొండ నిరంజన్, గుమ్మకొండ ప్రభాకర్, గుమ్మకొండ మల్లేష్, గుమ్మకొండ నితిన్, మొక్తాల పవన్, తోటపల్లి నర్సింహా, డొక్కా శ్రీశైలం, తోటపల్లి యశ్వంత్, గుమ్మకొండ శివ పాల్గొన్నారు.

సంచార జాతి కార్మికుని మృతి

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన సంచార జాతి కార్మికుడు చెన్నంపల్లి బాలస్వామి శుక్రవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు మృతుడు బాలస్వామికి దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, తెలకపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వాటర్ లక్ష్మణ్, ఎండి.ఫరీద్, కుమ్మరి బాలస్వామి, మృతుని కుటుంబ సభ్యులు పూసలి రవి, పూసలి సురేష్, పూసలి ఆంజనేయులు, ముత్యాలమ్మ, పూసలి కులస్తులు సంచార జాతి కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామానికి చెందిన పగిడాల రాములమ్మ గుండె పోటు మరణించింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వారి స్వగృహం వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీపీ వెంట మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ రవికుమార్, సాతాపూర్ యువ నాయకులు శివ, వెన్నచర్ల యువ నాయకులు పెద్దరాజు, భయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా గులాం రసూల్

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన గులాం రసూల్‌ను కొల్లాపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా, అలాగే సాతాపూర్ గ్రామానికి చెందిన శివరాజ్ యాదవ్‌ను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ మిడ్జిల్

అనుమతి లేకుండా దుందిబి వాగు నుండి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ నాగేశ్వరరావు తెలిపారు. వాడియాల గ్రామానికి గడ్డల భాస్కర్, తేజ ట్రాక్టర్లుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



విద్యార్థినులు ఆరోగ్యానికి ప్రాముఖ్యతను ఇవ్వాలి: ఏజీపీ

నవతెలంగాణ-మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన **Every month - safe period** కార్యక్రమంలో అమ్మాయిల వ్యక్తిగత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కీర్తన పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్, సంతోష్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ గిరిబాబు ప్రిన్స్ హెల్పింగ్ చిల్డ్రెన్ ఆర్గనైజేషన్ల వారి సహాయ సహకారాలతో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను, ఎదిగే క్రమంలో ఏర్పడే ఆరోగ్యకర ఇబ్బందులను తెలియజేశారు. విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం వారి యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడుతుందని వ్యక్తిగత ఆరోగ్యం పరిశుభ్రతల గురించి తీసుకోవాల్సిన ఆహార నియమాలను, చర్యలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల మండల విద్యాధికారి జి.సురేష్, గిరిబాబు, సంతోష్, కీర్తన పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, శుభ, భాస్కర్, బలరాం తదితరులు పాల్గొన్నారు .



అంబేద్కర్ ఆదర్శనీయుడు


జోగులాంబ గద్వాలలో..





నవాబ్‌పేటలో ..



రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు ఇచ్చేనిజమైన నివాళి : సీఐటీయూ

నవతెలంగాణ-జోగులాంం గద్వాల

భారత రాజ్యాంగ పరిరక్షణ పోరాటాలే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు మనం అర్పించే ఘనమైన నివాళి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ.నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగ స్వరూపాన్ని మార్చివేసి, మను ధర్మాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. భారత రాజ్యాంగం ద్వారా అట్టడుగు జాతులకు అందుతున్న ప్రయోజనాలను దూరం చేసి, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని ప్రయత్నం చేస్తుందన్నారు. చట్టబద్ధ రాజ్యాంగబద్ధ పదవులలో ఉన్న వ్యక్తులు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండక ప్రజా పోరాటాల సందర్భంగా ఎన్నికల సందర్భంగా ప్రజల మధ్య విద్వేశాలు భేదాభిప్రాయాలను సృష్టిస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ పూలే మార్క్స్ ఆలోచనలు ఆశయాలను మహిళలు కార్మికులు విద్యార్థులు అర్థం చేసుకొని

రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిగే పోరాటాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత మాట్లాడుతూ మహిళా సమానత్వం కోసం చివరివరకు పోరాడి రాజ్యాంగ హక్కులను కల్పించిన అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకొని మహిళా హక్కుల కోసం ఉద్యమించాలని అన్నారు. మహిళలు ఉత్పత్తిలో భాగస్వామ్యమైనప్పటికీ ఆదాయాలు మాత్రం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చేంతవరకు అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, పట్టణ కన్వీనర్ రాజేష్, కార్మికులు వీరేష్, నరసింహ, విద్యార్థులు రఘు, రవి, రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి, రాజ్యంగ రూపశిల్పి, పీడిత ప్రజల విముక్తి ప్రదాత డా.బి.ఆర్.అంబేద్కర్ భారతీయులందరికీ ఆదర్శనీయుడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట రెడ్డి అన్నారు. స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాలలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని పరిశీలిస్తే 'అధ్యయనం-పోరాటం' అనే అంతసూత్రం జీవితంలో అన్నీ దశలలో గ్రహించవచ్చునని, విభిన్న సంస్కృతులు గల మన దేశానికి పూలదండలో దారంలా గొప్ప రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. అంటరానితనం, కుల వివక్ష, లింగ వివక్ష, అసమానతలు లేని దేశంగా భారతావనిని తీర్చిదిద్ది ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని నివాళులు అర్పించారు. అలాంటి మహనీయుడి బాటలో నడిచి సామాజిక దురాచారాలను రూపు మాపి ఆదర్శంగా జీవించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డా.మంగళగిరి శ్రీనివాసులు, డా.మహేందర్, డా.గోపినాథ్ రాథోడ్, డా.రవి శేరిన్, నవీన్ గౌడ్, మహమ్మద్ రఫీ, రంగారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అలంపూర్ : భారతదేశంలో నిచ్చెన మెట్ల లాంటి కుల వ్యవస్థను నిర్మూలించడమే అంబేద్కర్ లక్ష్యమని సమ సమాజ సేవా ట్రస్టు సభ్యులు డాక్టర్ ఎస్.భాస్కర్ అన్నారు. శుక్రవారం అల్లంపూరులో సమ సమాజ సేవా ట్రస్ట్ కేవీపీఎస్ రైతు సంఘం ప్రజా నాట్యమండలి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి జరిగింది. ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.భాస్కర్ మాట్లాడుతూ భారతదేశంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం అంతం చేయాలని శూద్ర కులాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అందించాలని అహర్నిశలు పాటు పడ్డారని అన్నారు. దళితులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో ముందుకు రావాలంటే దేశంలో భూ పంపిణీ జరగాలని, పరిశ్రమలను జాతీయం చేయాలని, అంబేద్కర్ చెప్పాడని అన్నారు. కుల నిర్మూలన కోసం పాటుపడడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, టౌన్ కార్యదర్శి అయ్యప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న, నరసింహ, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆలీ అక్బర్, కార్యదర్శి ఆశన్న, గంగన్న, మాలిక్ భాషా, రఫీ, సిద్దయ్య, జి బాబు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ : మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన కమిటీ నాయకులు లబ్బరి వెంకటన్న ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లబ్బారి వెంకటన్న మాట్లాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు, హక్కుల కోసం పోరాడి సాధించుకున్నప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు తమ పిల్లలను కష్టపడి చదివించి ఉన్నతమైన మార్గాలను ఎంచుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ చదువుకున్నప్పుడే ఈ సమాజం బాగుపడుతుందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అకృత్యాల పట్ల ప్రశ్నించే నాయకత్వం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మణ, కొండపాగు ఏసేపు, సుబ్బారావు, తిమ్మరాజు, వెంకటన్న, డాక్టర్ గోవిందు, దానియేలు, జెసపులు, గువ్వల గోవిందు, రాజు, సుధాకర్, మోషే తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట : భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు,పలు రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయులు అని దేశానికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లౌకిక రాజ్యం ప్రాథమిక విధులు హక్కులను దేశంలో ఉన్న ప్రతి పౌరునికి సమానంగా అందేవిధంగా భారత రాజ్యాంగం రచించిన ఘనత ఆయనకే దక్కింది అని అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ కంటే ఈ ప్రపంచంలో ఎవరూ మించి ఉండరేమో నని కొనియాడారు . బాబాసాహెబ్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డప్పు ప్రసాద్ మహారాజ్,కార్యదర్శి కరుణాకర్ మహారాజ్,ఆంజనేయులు, రమేష్,గోపాల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు .



మహబూబ్‌నగర్‌లో..


రాజాపూర్‌లో..



జోగులాంబ గద్వాలలో..



మహబూబ్‌నగర్‌లో..

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



నవతెలంగాణ- అలంపూర్

గత రెండు సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమోదం పొందిన కుబేర్‌లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యూటీఎఫ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు.టిఎస్ యూటీఎఫ్ జిల్లా మహా సభల సన్నాహక సమావేశం శుక్రవారం ఆలంపూర్ పట్టణంలో జిల్లా అధ్యక్షుడు కె తిప్పన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చావ రవి మాట్లాడుతూ గత రెండేళ్ళుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జీపిఎఫ్, పెన్షన్, టిఎస్ జీఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జీఓ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవిప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఓ, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలంపూర్ లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి విద్యార్థి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ప్రణవ్ తేజ అనే విద్యార్థి హుజురాబాద్ లో నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 హాకీ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక అయినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ కేఎన్ వి.రవి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థి ప్రణవ్ తేజను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ కె.యస్.వి. రవి ప్రకాశ్ ప్రణవ్ తేజ కు, పిఈటి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పాఠశాల స్థాయిలోని విద్యార్థులు క్రీడలలో రాణించడానికి అనేక రకాలుగా కృషి చేస్తున్నామని, క్రీడలు విద్యార్థులలో మానసిక ఆనందంతో పాటు శారీరక వికాసానికి దోహదం చేస్తాయని, విద్యార్థిని విద్యార్థులు క్రీడారంగంలో వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు.

ప్రభుత్వాస్పత్రుల సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) మండల నాయకులు మోష
- తహసీల్దార్‌కు వినతిపత్రం

నవతెలంగాణ- ధరూర్

ధరూర్ మండలంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన పిహెచ్సి ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు మోష డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధరూర్ మండలంలో తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరూర్ మండలంలో ప్రస్తుతం సుమారు 70000 జనాభా ఉందని పెరిగిన జనాభాకు అనుగుణంగా నూతన పిహెచ్సి ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల బాట పడుతున్నారని అన్నారు అందుబాటులో ప్రభుత్వ వైద్యశాలలు లేకపోవడం వల్ల ప్రజలు ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లి తమ ఆదాయాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఉప్పేర్ గ్రామంలో మూసివేసిన నేచురోపతి ఆసుపత్రిని పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆసుపత్రికి ల్యాబ్ టెక్నీషియన్ ను నైట్ వాచ్ మెన్ ను నియమించాలని ప్రహరీ గోడకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. అన్ని పల్లె దావాకానాలలో రోగుల సంఖ్యకు అనుగుణంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న కరెంటు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్యం, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పోయి ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,పారిశుద్ధ కార్మికులు లేకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మేకల నరసింహులు, ఉప్పేర్ అంజి, గోవిందు, నరసింహ తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
5
శనివారం | డిసెంబర్ 07, 2024 | www.navatelangana.com

14న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ-నారాయణపేట

వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుందామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని, రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీ పడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 14వ తారీఖున నారాయణపేట, కోస్గి కోర్టులలో నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను సత్వరమే పరిష్కరించుకుని న్యాయం పొందవచ్చునని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశమని,దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలి



నవతెలంగాణ-క్రిష్టా

విద్యార్థులు సరైన ప్రణాళికతో చదివితే పదో తరగతి లాంటి పరీక్షలు అద్భుతమైన విజయాలు సాధించవచ్చని పాఠ్యపుస్తక రచయిత మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కున్సి గ్రామంలో పాఠశాలను సందర్శించి విద్యార్థులలో సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థినులతో ముచ్చటించారు. పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ చేస్తూ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ప్రణాళిక యొక్క ఆవశ్యకత విజేతల యొక్క మనస్తత్వం ఏమారుపాటుకు గురికాకుండా విద్యార్థులు ఉండటం, లక్ష్యాల గురించి విద్యార్థులకు వివరించారు. అనేక సోదాహరణలతో విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సంతోషి, ఉపాధ్యాయ బృందం రమేష్, నరసింహులు, కాసిం అలీ, నరేందర్, ఉష, సౌమ్య, నర్సింలు, భారతి, నాగేష్ తదితరులు ఉన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు గురుకులం విద్యార్థులు



నవతెలంగాణ-ధన్వాడ

ఈ నెల 7 నుంచి 9 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య సాఫ్ట్ బాల్ 17 సంవత్సరాలలోపు బాలబాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టు తరఫున పాల్గొనుటకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న అరవింద్, అభిలాష్, వెంకటేష్‌లు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. మీరు ఎంపికల పట్ల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్, పీడీ డాక్టర్ రామ్మోహన్, పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

గురుకులం విద్యార్థులకు బంగారు పతకం



నవతెలంగాణ-ధన్వాడ

నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1 వరకు మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైక్య రగ్బీ 14ఏళ్లలోపు బాలబాలికల పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టు తరఫున పాల్గొన్న స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న శివ అత్యంత ప్రతిభ కనబరిచి మహబూబ్‌నగర్ జిల్లా జట్టుకు మొదటి బహుమతి బంగారు పతకం సాధించాడని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. వీరి ఎంపికల పట్ల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్, పీడీ డాక్టర్ రామ్మోహన్, పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్

- **నేటి నుంచి సీఎం కప్ పోటీలు..**

నవతెలంగాణ-నర్వ

మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని సర్కార్ భావించింది. ఎంతో టాలెంట్ ఉండి గ్రామాలకే పరిమితమవుతున్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్-2024 క్రీడాపోటీలకు శ్రీకారం చుట్టింది. 15 నుంచి 25ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతీ, యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. నేటి నుంచి జనవరి రెండు 20, 25వ తేదీ వరకు గ్రామపంచాయతీ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖోఖో విభాగాల్లో మొదట మండల స్థాయిలో పోటీలను 7 నుంచి 12వ తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్వహిస్తారు.

పంచాయతీ స్థాయిలో..

ఈ నెల 7, 8 తేదీల్లో అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపిస్తారు. పంచాయతీ కమిటీలో జీపీ కార్యదర్శి చైర్మన్‌గా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా, పీఈటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

మండల స్థాయిలో..

ఈ నెల 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. మండల స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారు. మండల సెలక్షన్ కమిటీలో స్పెషల్ ఆఫీసర్ చైర్మన్‌గా, ఎంపీడీవో కన్వీనర్, తహసీల్దార్, ఎంఈవో, ఎస్సై, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సభ్యులుగా, సీనియర్ క్రీడాకారులు సభ్యులుగా ఉంటారు.

జిల్లా స్థాయిలో..

మండల, మున్సిపల్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 16 నుంచి 21 వరకు జిల్లాస్థాయి పోటీలు ఉంటాయి. అథ్లెటిక్స్, ఫుట్బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా, కుస్తీ, బ్యాడ్మింటన్, హ్యాండ్బాల్, చెస్, బేస్బాల్, నెట్బాల్, బాక్సింగ్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, సైక్లింగ్, ఉష, జూడో, కిక్ బాక్సింగ్ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందిస్తారు. వారిని రాష్ట్రస్థాయికి పోటీలకు పంపుతారు.

రాష్ట్ర స్థాయిలో..

జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు డిసెంబర్ 27 నుంచి 2 జనవరి 2025 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయి పోటీలో గెలిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి అందజేస్తారు. అలాగే వ్యక్తిగత క్రీడాంశంలో విజేతకు, రన్నర్‌కు, మూడో స్థానంలో నిలిచిన వారికి కూడా బహుమతులు ఇస్తారు.

కాటన్ మిల్లును సందర్శించిన రాజ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-ధన్వాడ

నారాయణపేట జిల్లా లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో ఇటీవల అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.కాటన్ మిల్లు యజమాని శ్రీనివాస్ లావూటి, ఫౌండేషన్ సభ్యులతో భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి కలిసి అగ్ని ప్రమాద ఘటనాస్థలాన్ని సందర్శించారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 20 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని యజమాని శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రాంతంలో అగ్నిమాపక స్టేషన్‌లో ఒక్క వాహనమే ఉండటం వల్ల త్వరగా ప్రమాదాన్ని నివారించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలన



నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లా కోస్గి మండలం చెన్నారం, గుండుమల్ మండలం కొమ్మూరు గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, నారాయణపేట జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ ప్రతిక్ జైన్ పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎంత పొలం ఉంది? ఎన్ని ఎకరాలు సాగు చేశారు? ఎన్ని బస్తాల ధాన్యం పండిందనీ అడిగారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరిధాన్యం తడిసిన ఏం ఆందోళన పడవద్దని, ఎండిన తర్వాత కేంద్రంలో విక్రయించి మద్దతు ధరతో కూడిన బోనస్ తీసుకోవాలని రైతులకు సూచించారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. బోనస్ డబ్బులు జమ అవుతున్నాయా అని ప్రశ్నించారు. కేంద్రాల ఆవరణలో ఆరబెట్టిన రైతుల ధాన్యం కుప్పల వద్దకు వెళ్లి తేమశాతాన్ని చూశారు. కేంద్రాలలో రోజుకు ఎన్ని క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని మహిళా సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాలలో





అవసరమైన కాంటాలు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, సివిల్ సప్లై డీఎం దేవరాజ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుదర్శన్, కోస్గి తహసీల్దార్ బక్క శ్రీనివాస్, గుండు మాల్ తహసీల్దార్ భాస్కర్ స్వామి, ఐకేపీ ఉద్యోగులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-నర్వ

మక్తల్ ఎంబి ఫీల్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్వ మండలం బెక్కరపల్లి, గ్రామంలోని ఎంబి చర్చిలో స్థానిక పాస్టర్ రెవ.ఎస్.ఎస్.రాజులు ఆధ్వర్యంలో ఫీల్డ్ చైర్మన్ రెవ. ఈ.ప్రసాద్, సెక్రెటరీ రెవ. ఎంజె.యేసు కుమార్అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 30 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో బడుగు, బలహీన వర్గాల వారి సాన్నిహిత్యం కలిగి జీవించానని, అగ్రవర్ణ వారిలో కూడా పేదలు ఉన్నారని వారందరు నన్ను ఆదరించారన్నారు. ఈ రోజు నేను ఎమ్మెల్యేగా గెలుపొందడంలో వారంతా నాకు సహకరించారు. వారి రుణం తీసుకునే అవకాశం దేవుడు నాకు ఇచ్చారన్నారు. పాస్టర్‌లు ఇచ్చిన వినతిపత్రంలోని విషయాల పట్ల సానుకూలంగా స్పందించి చర్చ్‌ల నిర్మాణం కొరకు కావాల్సిన అనుమతులు మంజూరుకు కృషి చేస్తానని, అలాగే ఇందిరమ్మ ఇండ్లను పాస్టర్‌లకు మంజూరు చేస్తానని, ఇంకా తన ద్వారా అయ్యే పనులు చేయించుకోవాలని ఆయన తెలిపారు. సభకు వచ్చిన దాదాపు 30 మంది పాస్టర్లకు క్రిస్మస్ గిఫ్ట్ అందజేశారు. అనంతరం ఫీల్డ్ కమిటీ వారు స్థానిక పాస్టర్ రెవ.ఎస్.ఎస్.రాజులుతో కలిసి శాలువా పూలమాలలు వేసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులుగా ఎంబి బైబిల్ కాలేజ్ అధ్యాపకులు మక్తల్ ఫీల్డ్ అడ్వైజర్ రెవ. ఆర్ఎస్.పీటర్, ఎంబి, జీసీ ప్రతినిధులుగా పీస్ కమిటీ ట్రెజరర్ రెవ.ఏఎస్.గిద్యోన్, ఎంబీడీవో సెక్రెటరీ ఎస్.శేఖర్, ఫీల్డ్ నాయకులు ప్రవీణ్, రెవ.పి.నెహేమ్యా, జోసెఫ్, మంతన్ గోడు సామేల్, కల్వాల్ విజయ్, చిన్న చింతకుంట ఫీల్డ్ వైస్ చైర్మన్ రెవ.జి.మోషే, అబ్రహం, నోహన్, ఎస్ఆర్.శాంసన్, వివిధ సంఘాల పాస్టర్లు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ద్వారక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని తదితర అంశాలపై షీ టీం పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీ టీమ్ పోలీసులు బలరాజు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న పిల్లలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా వేధింపులకు గురి చేసిన, వేధిస్తున్న ఎవరైనా ఉంటే షీ టీమ్ సంబంధిత పోలీసు వారికి 1930 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. ఆపద సమయంలో 8712670398 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు బలరాజ్, భరోసా టీం దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు



నవతెలంగాణ-క్రిష్టా

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో నాయకులు ఘన నివాళిర్పించారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్వరాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. గ్రామం నేతలు మాట్లాడుతూ సమసమాజ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర కీలకమని కొనియాడారు. ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని, రాజ్యాంగ శిల్పి, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బూశప్ప, సుభాష్, మహదేవ్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఊట్కూర్ : అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుపుతామని అంబేద్కర్ సంఘం నాయకులు కొక్కు శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం పూలమాలలు వేసి నివాళులు అర్పించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన అడుగు జడలు ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అరవింద్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, హజమ్మ, దుర్గం శ్రీనివాస్, ఆర్.హనుమంతు, రాజప్ప, అనిత, కొండన్ గోపాల్, దశరథ్, అశోక్, భరత్, బలరాం



తదితరులు పాల్గొన్నారు.

నర్వ : రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, ప్రపంచ మేధావి డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్, గ్రామస్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు కేఎన్.స్వామి, ఎం.నారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తాయప్ప గౌడ్, పి.ఆనంద్, బి.రవి కుమార్, జి.బాలప్ప, రామంజనేయులు, జంగిటి రాజారాం, జి.భీమేష్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్, మాజీ అధ్యక్షులు కే.శ్రీనివాసులు, కమిటి సభ్యులు నౌసు వెంకటయ్య, ఏసోప్ప, వార్డు సభ్యులు ఎం.రాము, దండు నర్సిములు, సుదర్శన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కును అందజేత



నవతెలంగాణ-మల్దకల్

మండల కేంద్రానికి చెందిన శంకరమ్మ డాటర్ ఆఫ్ తిమ్మప్పకు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద రూ.18వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు వెంకటన్న ఉరుకుంద, మధు నాయకి, ప్రభాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో.. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



నవతెలంగాణ-ధరూర్

మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ధరూర్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తల్లిదండ్రులకు కొన్ని సూచనలు చేశారు. విద్యార్థులు చదివితే వాళ్ళ భవిష్యత్తు ఎలా ఉంటుంది. క్రమశిక్షణ, విద్య వివేకం కలిగి ఉన్న విద్యార్థి ఎప్పుడైనా సరే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలు పొందుతారని, విద్యార్థుల తల్లిదండ్రులు క్రమంగా కళాశాలకు వస్తూ వారు చదివే విధానం, హాజరు విధానం తెలుసుకుంటే విద్యార్థులు కూడా క్రమశిక్షణతో మెలిగి చదవడానికి మెలుగుతారు.ఈ సమావేశాన్ని తల్లిదండ్రులు ఇలాగే ప్రతిమూడు నెలలకోసారి మీరు మీటింగ్ పెడితే మా పిల్లల సామర్థ్యాలు మేము తెలుసుకుంటామని తల్లిదండ్రులు తెలిపారు. సమావేశానికి టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటిక దగ్గర అపరిశుభ్రత



నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామ ముస్లిం స్మశాన వాటిక(కబ్రస్తాన్)లో మందుబాబులు మద్యం సేవించి కాళీ బాటిల్స్ పగలగొట్టి అపరిశుభ్రతంగా మారుస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు గుర్తు తెలియని మందుబాబులు మద్యం సేవించి కాళీ సీసాలు వదిలేసి వెళ్తున్నారని, తిను బండారాలు యొక్క కాగితాలు చెత్త చెదరంగా పడేసి వెళ్తున్నారని వాపోయారు. మరికొందరు కాలి సీసాలను పగలగొట్టి వెళ్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే స్మశానానికి తీసుకొని వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా పగలు, రాత్రి అనకుండా బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు చేపట్టడంతోనే మద్యంను సేవించే వారి సంఖ్య పెరిగిపోతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. రాత్రి సమయంలో పోలీసులు గస్తీ నిర్వహించాలని, అలాగే మద్యం సేవించి అపరిశుభ్రత ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఎల్‌సీడీ సర్వేను ఏఎన్‌ఎంలతో చేయించొద్దు

- **ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**



జోగులాంబ గద్వాల : ఆశా వర్కర్లతో చేయించే ఎల్‌సీడీ సర్వేను ఏఎన్ ఎంలతో చేయించడం దుర్మార్గమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంవ్యాప్తంగా ఏ జిల్లాలో కూడా ఏఎన్‌ఎంలతో ఎల్‌సీడీ సర్వే చేయించడం లేదన్నారు. గద్వాల జిల్లాలోని ఈసీ ఏఎన్‌ఎం, 2వ ఏఎన్‌ఎం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఏఎన్‌ఎంలతో పనితో పాటు ఆశ వర్కర్లు చేసే ఎల్‌సీడీ సర్వేపనులను కూడా అధికారులు చేయించుకుంటున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో పనిచేస్తున్న ఆల్ ఏఎన్‌ఎం అందరు కలసి ఎల్‌సీడీ సర్వే అదనపు పనులను ఏఎన్‌ఎంలతో చేయించకుండ నిలిపి వేయాలని కోరుతూ డీఎంహెచ్ సిద్దప్పకి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పద్మ,భారతి , నాగమ్మ, సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.